క్లుప్తంగా

ఐశ్వర్య సిద్ధి గణపతికి పూజలు

గొల్లప్రోలు: మండలంలో ఐశ్వర్య సిద్ధి గణపతికి సంకటహర చతుర్ధి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గాడలో ఈబీసీ కాలనీలో ఉన్న గణపతి ఆలయంలో శనివారం అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తు సోదరులు ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు హాజరవుతున్న విద్యార్థుల కోసం ఐశ్వర్య సిద్ధి గణపతికి ప్రత్యేక పూజలు, పంచామృతాలతో అభిషేకం చేశారు. స్వామివారిని అలంకరించి, నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఆలయ సేవాసంఘ సభ్యులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు ప్రాధాన్యం

మున్సిపల్ చైర్‌పర్సన్ అరుణ



కౌన్సిలర్ పితాని కృష్ణ ప్రశ్నకు సమాధానం ఇస్తున్న చైర్‌పర్సన్ అరుణ

సామర్లకోట: వేసవి కాలంలో మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ అన్నారు. శనివారం చైర్‌పర్సన్ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా సాధారణ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, తాను ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో పని చేస్తున్నానని కమిషనర్ జె.రామారావు తెలిపారు. అధికార పక్ష కౌన్సిలర్ పితాని కృష్ణ మాట్లాడుతూ తాగునీటి సమస్య లేకుండా చూడాలని కోరారు. దాంతో చైర్‌పర్సన్ అరుణ కలుగ జేసుకుని తాగునీటి సమస్యకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. సభ్యులు హాజరు సంతకాలు చేసిన తరువాత సమావేశం ముగిసినట్టు చైర్‌పర్సన్ ప్రకటించారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు ఉబా జాన్‌మోజెస్, గోకిన సునేత్రాదేవి, అధికార, ప్రతిపక్ష సభ్యులు, టౌన్ ప్లానింగ్ అధికారి ఫణికుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి



స్వీప్ ఓటు సింబల్ చూపిస్తూ గుడివాడలో అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ

పెద్దాపురం: ప్రతి ఒక్కరితో ఓటు వేయించాలనే లక్ష్యాన్ని సాధిద్దామని మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ (ఎంసీసీ) కన్వీనర్ ఎంపీడీఓ జి.ఉషారాణి అన్నారు. స్వీప్ అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని గుడివాడ, మర్లావ సచివాలయాల్లో స్వీప్ అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఉషారాణి మాట్లాడుతూ ప్రతీ ఒక్క ఓటరు ఓటు వేయాలని హితవు పలికారు. నూరు శాతం ఓటింగ్ జరగాలన్నదే స్వీప్ లక్ష్యమన్నారు. స్వీప్ లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా అధికార యంత్రాంగం పని చేస్తుందని ఎంపీడీఓ అన్నారు. అనంతరం ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఈఓ పీఆర్‌డీ నక్కా సత్యనారాయణమూర్తి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు భారతి, నిర్మల, ఎంపీడీఓ కార్యాలయం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

కొత్తపల్లి: మండలంలోని పలు గ్రామాలకు చెందిన నలుగురు వలంటీర్లు శనివారం స్వచ్ఛందగా రాజీనామాలు చేశారు. వాకతిప్పలో ఇద్దరు, మూలపేటలో ఇద్దరు రాజీనామాలు చేశారు. ఆ రాజీనామ పత్రాలను పంచాయతీ కార్యదర్శులకు అందచేసినట్టు ఎంపీడీఓ వెంకట నారాయణ తెలిపారు.

వేసవి వినోదంలో గణిత గమ్మత్తులు

కాకినాడ సిటీ: పాఠశాల విద్యాశాఖ, వీబీవీఆర్ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాకినాడ జగన్నాథపురం ఎంఎస్ఎన్ చారిటీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న వేసవినోదంలో శనివారం గణితంలో గమ్మత్తులపై అవగాహన కల్పించారు. ప్రముఖ గణితావధాని, గణిత ఉపాధ్యాయుడు పి.రవిశంకర్ పిల్లల్లో గణితంపై ఉన్న భయాన్ని గణిత ఆటలు, పాటలు, పజిల్స్, సులభ పద్ధతిలో గణిత విధానాల బోధనతో పోగొట్టారు. నూతన పాఠ్య పుస్తకాల గణిత సిలబస్ ఆధారంగా పదో తరగతి విద్యార్థులకు గణిత భావాలను సమస్య సాధనను గణిత సూత్రాల నిర్మాణాలను వివరించారు. నాలుగో తరగతి నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు పప్పెట్రీపై పిల్లి గోవిందరాజులు శిక్షణ ఇచ్చారు. పదోతరగతి విద్యార్థులకు చదివే ప్రణాళికను, విషయాలను, సులభంగా పటాలు గీయటాన్ని జీవశాస్త్ర ఉపాధ్యాయుడు వీఎస్‌వీ రమణమూర్తి వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఎస్ సుబ్రహ్మణ్యం, వేసవి వినోదం కన్వీనర్ కేసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

బోట్‌క్లబ్: బాటసారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు బర్రి నాగేశ్వరరావు, పాలెపు రాఘవేంద్రరావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీఎస్ఎన్ మూర్తి అన్నారు. స్థానిక అన్నమ్మఘాటీ సెంటర్ సమీపంలోని ఐస్ ఫ్యాక్టరీ వద్ద శనివారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రోజురోజుకీ పెరుగుతున్న వేడిగాలలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ట్రస్ట్ సభ్యులు మహాలక్ష్మి, పి.భారతి, సత్యాకాంతి పాల్గొన్నారు.

ఆదరించండి.. మరింత అభివృద్ధి చేస్తా..

- వైఎస్సార్ సీపీ పిఠాపురం అభ్యర్థి వంగా గీత
- పిఠాపురం మండలంలో ఎన్నికల ప్రచారం
- బ్రహ్మరథం పట్టిన జనం



కుమారపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వంగా గీత తదితరులు



పూల దండలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

పిఠాపురం: ఓటు వేయడం మీ పని అభివృద్ధి చేయడం నా పని అంటూ వైఎస్సార్ సీపీ పిఠాపురం అభ్యర్థి వంగా గీత ప్రచారం చేస్తుంటే ప్రజల నుంచి అనూహ్య స్పందన కనిపిస్తోంది. ఎక్కడ చూసినా జనం ఆమెకు బ్రహ్మరథం పడుతున్నారు. ప్రజల ముందుకే పాలన తీసుకువచ్చి సంక్షేమ పథకాలను ప్రజల ఇళ్లకే చేర్చుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన సంక్షేమాన్ని చూసి వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆమె పిఠాపురం మండలం కుమారపురం, జములపల్లి, నర్సింగపురంలలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికీ వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఇప్పటి వరకు ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. బ్రహ్మరథం పట్టిన జనంతో ఆమె మమేకమయ్యారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అందరికీ అందుబాటులో ఉండే తనకు అవకాశం కల్పించాలని మీ ఇంటి మనిషిగా పిఠాపురం ప్రజల అడపడుచుగా సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు. ఆమె వెంట పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

గెలుపు బాటలో వంగా గీత

తన ప్రత్యర్థి ఎవరైనా గెలుపు మాత్రం నాదే అంటూ ప్రచారంలో దూసుకుపోతున్నారు పిఠాపురం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వంగా గీత. ఆమె పిఠాపురానికి సుపరిచితురాలు కావడం, అందరిని కలుపుకొనిపోయే మనస్తత్వం, ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ ముందుంటారు. దీంతో ఆమె గెలుపు నల్లేరుపై నడకగానే ఉంటుందంటున్నారు రాజకీయ విశ్లేషకులు. అసలు ప్రత్యర్థి ఎంత గొప్పవాడైనా తన ముందు బలాదూర్ అని, గెలుపు గుర్రంలా దూసుకుపోతున్నారని అంటున్నారు. జిల్లా రాజకీయాలలో కీలక మహిళా నేతగా జిల్లా పరిషత్ చైర్మన్ నుంచి ఎంపీ, ఎమ్మెల్యేగా జిల్లా ప్రజలకు సుపరిచితురాలైన ఎంపీ వంగా గీతను పిఠాపురం వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా ప్రకటించడంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ప్రతి గ్రామంలో ఆమెకు జనం నీరాజనం పడుతున్నారు.

వంగా గీతకు ఏపీ మాలమహానాడు మద్దతు



సమావేశంలో మాట్లాడుతున్న గుబ్బల రాజు

పిఠాపురం: వైఎస్సార్ సీపీ పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీతకు పిఠాపురంకు చెందిన ఏపీ మాల మహానాడు నాయకులు కార్యకర్తలు సంపూర్ణ మద్దతు తెలిపారు. పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏపీ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గుబ్బల రాజు ఆధ్వర్యంలో పలువురు ఏపీ మాల మహానాడు నాయకులు వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి వంగా గీత పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గుబ్బల రాజు మాట్లాడుతూ మాలలకు సంపూర్ణ న్యాయం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తోనే జరుగుతుందని, ఆయనకు తాము సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు ఏపీ మాల మహానాడు సభ్యులు పాల్గొన్నారు.

బ్యాలెట్ పేపర్ల ర్యాండమైజేషన్‌పై అవగాహన అవసరం



శిక్షణ ఇస్తున్న ఆర్డీవో జేఎస్ రామారావు

పెద్దాపురం: ఎన్నికల్లో ఈవీఎం బ్యాలెట్ పేపర్ల ర్యాండమైజేషన్ సజావుగా సాగాలంటే సిబ్బంది ఆ ప్రక్రియపై అవగాహన పెంచుకోవాలని ఈఆర్వో జేఎస్ రామారావు అన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో శనివారం ర్యాండమైజేషన్‌పై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈవీఎంలో బ్యాలెట్ పేపర్ ర్యాండమైజేషన్ తేదీలు త్వరలో ప్రకటిస్తామని, స్థానిక మహారాణి కళాశాలలో ఈ ప్రక్రియ జరుగుతుందన్నారు. ర్యాండమైజేషన్ విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికి మొబైల్స్, కెమేరాలను అనుమతించబోమని చెప్పారు. పోలింగ్ సమయం సమీపిస్తున్న నేపథ్యంలో సిబ్బందికి ఎటువంటి సెలవులు ఉండవని అందుబాటులో ఉండి ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. అనంతరం మాక్ పోలింగ్, ఈవీఎం బ్యాలెట్ పేపర్ ర్యాండమైజేషన్, వంటి పలు అంశాలపై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్ తదితరులున్నారు.

స్థానికుడిని.. ఓ అవకాశం ఇవ్వండి

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దొరబాబు
- పండ్రవాడలో భార్య చంద్రకళతో ప్రచారం



పెద్దాపురంలో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న దొరబాబు



పండ్రవాడలో ఇంటింటా ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థి దవులూరి దొరబాబు, భార్య చంద్రకళ

సామర్లకోట: స్థానికుడిని.. ఒకసారి అవకాశం ఇవ్వండి అంటూ వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అభ్యర్థి దవులూరి దొరబాబు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పండ్రవాడ గ్రామంలో ఎంపీటీసీ సభ్యుడు నాగనబోయిన చంటిబాబు, ఆ గ్రామ పార్టీ నాయకులు పెంకె శ్రీను, సత్యనారాయణ, పవర సర్పంచ్ వీరంరెడ్డి సీతామహాలక్ష్మి, గ్రామ పార్టీ నాయకుడు నాగనబోయిన రాజబాబు ఆధ్వర్యంలో దొరబాబు ఇంటింట ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పేద ప్రజల అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతు న్నాయన్నారు. దీర్ఘకాలికంగా ప్రజలు స్థానిక అభ్యర్థిని కోరుకొంటున్నారని, ఈ విషయాన్ని తెలుసుకున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తనకు ఈ అవకాశం కల్పించారని తెలిపారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా జగన్‌మోహన్ రెడ్డి నవరత్న పథకాలను ప్రవేశ పెట్టి వాటిని అమలు చేశారన్నారు. ఆ పథకాలను ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవడంతో ఆ పథకాలను తిరిగి కొనసాగించాలని నిర్ణయించారని తెలిపారు. ఆర్థిక సమానత్వం సాధించడమే లక్ష్యంగా జగన్ పని చేస్తున్నారన్నారు. చంద్రబాబును ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలిపారు. దొరబాబు భార్య చంద్రకళ మాట్లాడుతూ నిజాయితీకి మారుపేరుగా ఉన్న తన భర్తకు ఓ అవకాశం ఇవ్వాలని మహిళలను కోరారు. పండ్రవాడలో ఇంటింట అపూర్వ స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఆవాల రాజేశ్వరి, ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, మాజీ ఎంపీపీ అత్తిలి వెంకట సీతారామస్వామి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆవాల లక్ష్మీనారాయణ, పార్టీ కాకినాడ జెడ్పీ చైర్మన్ మోరంపూడి శ్రీరంగనాయకులు, పార్టీ జిల్లా కార్యదర్శి తలారి దొరబాబు, ఎమండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ అచ్చిరాజు, పార్టీ నాయకులు వీరంరెడ్డి ఆనంద్, వీరంరెడ్డి నాని, కౌన్సిలర్లు పెండ్యాల నాగవెంకటలక్ష్మి, రెడ్డి లోవకుమారి, పాలిక కుసుమ, గృహ సారథుల కన్వీనర్ ఇరుసుమళ్ల సాయి, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే విజయానికి నాంది

పెద్దాపురం: రాష్ట్రంలో సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలే వైఎస్సార్ సీపీ విజయానికి నాంది పలుకుతాయని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దవులూరి దొరబాబు అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా శనివారం పట్టణంలో 9వ వార్డు పరిధిలోని పద్మనాభ కాలనీ, కుమ్మరవీధి ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, తాడి రాజశేఖర్, ఆ వార్డు కౌన్సిలర్ పెంటకోట సత్తిబాబు, ఆగ్రో డైరెక్టర్ సయ్యద్ జానీ, జేపీసీ నియోజకవర్గ కన్వీనర్ గోపు మురళి, చింతంరెడ్డి వీరబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో దొరబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం అమలు చేసిన సంక్షేమ పథకాలను గుర్తెరిగి ప్రజలు వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలన్నారు. పార్టీ రహితంగా అర్హులందరికీ నవరత్నాల ద్వారా సంక్షేమాన్ని అందించిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రజా సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోదఫా వైఎస్సార్ సీపీని రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా చలమలశెట్టి సునీల్‌ను గెలిపించాలని దొరబాబు కోరారు. పట్టణ అధ్యక్షుడు కాపగంటి కామేశ్వరరావు, జేపీసీ పట్టణ కన్వీనర్ చింతా శ్రీనివాసరావు, కౌన్సిలర్లు త్సలికి సత్య భాస్కర్, విడదాసరి రాజా, ఆరెళ్లి వీర్రాఘవులు, గడపా శివ, కో–ఆప్షన్ సభ్యులు వాసంశెట్టి గంగ, గుర్రాల యాకోబు, జాలా దావీదు, పెద్దింటి మరిడయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

- అసిస్టెంట్, ట్రైనీ కలెక్టర్ భావన



ఎన్నికల ప్రక్రియపై ఆరా తీస్తున్న ట్రైనీ కలెక్టర్ భావన

పెద్దాపురం: ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియపై జరిగేలా దృష్టి సారించాలని జిల్లా అసిస్టెంట్, ట్రైనీ కలెక్టర్ హెచ్ఎస్ భావన అన్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా శనివారం నియోజకవర్గ ఆర్ఓ కార్యాలయంలో ఎన్నికల ప్రక్రియను ఆమె ఆర్ఓ జేఎస్ రామారావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా భావన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను సజావుగా, పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. ప్రశాంత వాతవరణంలో ఎన్నికల ప్రక్రియ జరిగేలా అధికారులు దృష్టి సారించాలన్నారు. ఎన్నికల నిబంధనలతో పాటు ఎన్నికల కోడ్, నియమావళిపై ప్రజలకు మరింత అవగాహన పెంచాలన్నారు. అనంతరం నామినేషన్ కేంద్రం వద్ద జరుగుతున్న వెబ్ కాస్టింగ్, నామినేషన్ల ప్రక్రియ, తదితర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. తొలుత నియోజకవర్గంలో ఎన్నికల ప్రక్రియ తీరుపై ఆర్ఓ జేఎస్ రామారావును అడిగి తెలుసుకున్నారు. ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని పరిశీలకులు భావన సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏఓ సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, డీటీ భానుకుమార్, పద్మజ తదితరులున్నారు.

శృంగార వల్లభునికి రూ.3.12 లక్షల ఆదాయం



భక్తుల నుంచి పూజలందుకుంటున్న తిరుపతి శృంగార వల్లభ స్వామి



స్వామి వారి దర్శనం కోసం వచ్చిన భక్తజనం

పెద్దాపురం: మండలంలోని తొలి తిరుపతి స్వయంభూ శృంగార వల్లభుని ఆలయానికి శనివారం భక్తులు బారులుతీరారు. ఆలయ చైర్మన్ కర్రి వెంకట జగదీశ్వరరావు, ఈఓ వడ్డి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందుల తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ టిక్కెట్లు, అన్నదానం, కేశ ఖండన ద్వారా స్వామికి 3,12,500 రూపాయలు ఆదాయం సమకూరినట్లు ఈఓ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా సుమారు పదిహేను వేల మంది స్వామిని దర్శించుకోగా భక్తులకు ప్రసాద వితరణతో పాటు ఎండ తీవ్రత నేపథ్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కుంచే బుచ్చిరాజు, ఆలయ కమిటీ సభ్యులు కుంచే వెంకన్న, జగ్గారావు, కుమారి, ఆలయ అర్చకులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, సిబ్బంది కృష్ణ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణలతో విద్యార్థులకు గుర్తింపు

- జేఎన్‌టీయూకే ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్
- ముగిసిన ఇస్పార్క్ టెక్నికల్ సింపోజియం



ప్రశంసాపత్రాలు అందజేస్తున్న కృష్ణప్రసాద్, రత్నకుమారి, లీలాకుమారి తదితరులు

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): విద్యార్థి జీవితంలో నూతన ఆవిష్కరణలు కీలకమని, వాటి ద్వారా గుర్తింపు కలుగుతుందని జేఎన్‌టీయుకే ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. జేఎన్‌టీయూకేలో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహించిన ఇస్పార్క్–2024 టెక్నికల్ సింపోజియం శనివారం సాయంత్రం ముగిసింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ గెలుపు ఓటములతో సంబంధం లేకుండా తమకు ఉన్న ఆలోచన సమాజ ప్రయోజకరంగా ఉంటుందనే ఉద్దేశంతో ప్రాజెక్టు రూపంలో ప్రదర్శించడానికి రావడం సంతోషమని, అంతేగాక విద్యార్థుల మధ్య అభిప్రాయాలు పంచుకోవడంతో పాటు జూనియర్లకు ఆదర్శంగా నిలుస్తారన్నారు. ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ లీలాకుమారి మాట్లాడుతూ ఇంజినీరింగ్ పూర్తిచేసిన తరువాత కొలువులే ప్రామాణికం కాకుండా స్టార్టప్ దిశగా ఆలోచన చేయాలన్నారు. అనంతరం ప్రతిభ చూపిన వారికి బహుమతులు, ప్రసాంసపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రత్నకుమారి ఫ్యాకల్టీ ఝాన్సీరాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

తమన్నా సింహాద్రి ఎన్నికల ప్రచారం



వాకతిప్పలో ఎన్నికల ప్రచారం చేస్తున్న తమన్నా

కొత్తపల్లి: వాకతిప్పలో శనివారం రాత్రి భారత చైతన్య యువజన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తమన్నా సింహాద్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చెరకు రైతు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు.

కౌంటింగ్ సెంటర్ల వద్ద పటిష్ట భద్రత

- ఆర్వో వెంకటరావు ఆదేశం



ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించిన ఆర్వో వెంకటరావు

కాకినాడ: కాకినాడ సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు శనివారం ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని, కౌంటింగ్ సెంటర్‌ను సందర్శించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో ఆయా కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాల్సిన పటిష్ట భద్రతపై ఎన్నికల అధికారులు, నగరపాలక సంస్థ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. తొలుత జేఎన్టీయూకేలోని సివిల్ బ్లాక్‌ను సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన కాకినాడ సిటీ నియోజకవర్గ కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లు, కల్పించాల్సిన సౌకర్యాలపై సూచనలు ఇచ్చారు. అనంతరం మెక్లారిన్ గ్రౌండ్స్ ఆవరణలోని ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని కూడా సందర్శించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఆయా కేంద్రాల వద్ద ఎన్నికల సిబ్బందికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. కల్పించాల్సిన భద్రతపై సూచనలు ఇచ్చారు. ఆయన వెంట నగరపాలక సంస్థ ఎస్ఈ పి.సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, ఏఈ రమేష్ బాబు ఎన్నికల అధికారులు ఉన్నారు.

ఘనంగా సంకష్టహర చతుర్థి



నగర వీధుల్లో సంకీర్తన చేస్తున్న భక్తులు

బోట్‌క్లబ్: సంకష్టహర గణేశచతుర్థి సందర్భంగా కాకినాడ స్వయంభు భోగిగణపతి పీఠంలో ద్రాక్ష పండ్ల పాలవెల్లితో శనివారం ఉత్సవం నిర్వహించారు. సుప్రభాత వేళలో సన్నాయి మంగళ వాయిద్యాలతో విఘ్నేశ్వర ప్రతిమ, సిద్ధి, బుద్ధి కలశాలు వేంకటేశ్వర చిత్రపటం చేపట్టి పలు వీధుల్లో పుష్పార్చనతో నగర సంకీర్తన చేశారు. పంచామృత అభిషేకం అనంతరం 27వ శ్రీవారి జపయజ్ఞ పారాయణ చేపట్టారు. సాయంత్రం వేళ సహస్రనామ పారాయణ లక్ష వత్తులతో అఖండ హారతి, ప్రసిద్ధ గాయకుడు మేడిశెట్టి శ్రీరాములు భక్తి గానలహరి ఏర్పాటు చేశారు. పీఠం వ్యవస్థాపకుడు దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ స్వయంభువుకు కవచ యజ్ఞం జరిగిన సందర్భంగా 24 వ్రత కల్పాలుగా గత మాఘ మాసం నుంచి 2026 ఫిబ్రవరి వరకు ప్రతి నెల సంకష్ట హర గణేశ చతుర్థి వేడుకలు జరుగుతున్నాయన్నారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన

కోటనందూరు: మండలంలో బొద్దవరం, కేఏ మల్లవరం, కేఓ అగ్రహారం, పాతకొట్టాం, ఎల్లీపేట గ్రామాల్లో పోలింగ్ బూత్‌లను ఈఆర్ఓ కే రామలక్ష్మి శనివారం పరిశీలించారు. పోలింగు కేంద్రాల వద్ద ఎన్నికల సిబ్బంది, ఓటర్లకు కల్పించాల్సిన కనీస మౌలిక వసతులపై స్థానిక అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేశారు. ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సిబ్బందంతా సహకరించాలని కోరారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్ఓలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల నిర్వహణలో విధిగా నిబంధనలు పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జీ విజయకుమార్‌రాజు, సెక్టార్ అధికారులు జీ అరుణ్‌కుమార్, కేజే చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నేతల విస్తృత ప్రచారం



కొమరగిరిలో ప్రచారం చేస్తున్న నాయకులు

కొత్తపల్లి: కొమరగిరిలో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలంటూ శనివారం వైస్ ఎంపీపీ చెట్టుబత్తిన సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత, పార్టీ కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్‌లకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధి వల్ల పేదలకు మేల జరిగిందన్నారు. గ్రామస్థాయిలో ప్రచారం నిర్వహిస్తుంటే పార్టీలతో సంబంధం లేకండా వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపిస్తామని హామీ ఇస్తున్నారని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన బస్సు యాత్రలో ప్రజల మద్దతు ఏ విధంగా ఉందో మనకు తెలిసిందన్నారు. ప్రచారంలో ఉప సర్పంచ్ వెలమరెడ్డి, నాయకులు సోమరాజు, మేడే నారాయణరెడ్డి, పెదకాపు, చంటిబాబు, సత్యనారాయణ, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బోధనా పద్ధతులపై ముగిసిన శిక్షణ



సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న రిజిస్ట్రార్ సుమలత

బాలాజీచెరువు: జేఎన్‌టీయూకేలో సివిల్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ ఆన్ గూగుల్ ఎర్త్ ఇంజిన్ ఫర్ జియోస్పేషియల్ టెక్నాలజీపై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ నిర్వహించిన సదస్సు శనివారం ముగిసింది. ఆరు రోజుల పాటు నిర్వహించిన ఈ ప్రోగ్రాంలో జియో టెక్నాలజీ అప్లికేషన్, రిమోట్ సెన్సింగ్, ఏరియల్ ఫొటోగ్రఫీ తదితర అంశాలపై అధ్యాపకులకు శిక్షణ ఇచ్చారు. సర్టిఫికెట్ల ప్రదానోత్సవానికి రిజిస్ట్రార్ ఎల్.సుమలత హాజరై సాంకేతిక యుగంలో విద్యార్థులు ఉపాధి అవకాశాలు పొందాలంటే అధ్యాపకుల బోధనలో వినూత్న పద్ధతులు రావాలని సూచించారు. ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ డైరెక్టర్ సుబ్బారావు, జియాలజీ ప్రొఫెసర్ పద్మకుమారి, కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

తపోవనాన్ని సందర్శించిన కంచి వర్సిటీ వీసీ డాక్టర్ శ్రీనివాస్



ఆశీర్వచనం పొందుతున్న డాక్టర్ శ్రీనివాస్

తుని రూరల్: కుమ్మరిలోవలో తపోవనం ఆశ్రమాన్ని తమిళనాడులోని శ్రీచంద్రశేఖరేంద్ర సరస్వతీ విశ్వ విద్యాలయం (కంచి) రిజిస్ట్రార్, ఇన్‌చార్జి వైస్ చాన్సలర్ డాక్టర్ గుళ్లపల్లి శ్రీనివాస్ సందర్శించారు. శనివారం తపోవనానికి వచ్చిన ఆయన ఆశ్రమంలో రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించి, పూజలు నిర్వహించారు. అనంతరం ఆశ్రమ పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతీ మహాస్వామిజీ ఆశీర్వచనం పొందారు.